క్లుప్తంగా

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

గుర్రంపోడు : తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని నాగార్జునాసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని బొల్లారంలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని, గ్రంథాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. గత పాలకులు గ్రామాలను అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ వజ్ర రామేశ్వరీ ధనుంజయ, సర్పంచ్ కామెళ్ల రేవతి నర్సింహ్మా, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చెన్నారెడ్డి, ఉపాధ్యక్షుడు రవి, యువజన అధ్యక్షుడు కుప్ప పృధ్వీరాజ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

పెద్దవూర : నేడు హాలియాలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన గిరిజన బంజార భవన్ స్థలం, భోగ్ డండార్ కార్యక్రమాల కరపత్రాలను మంగళవారం ఏబీఎస్ఎస్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జటావత్ రవినాయక్ మాట్లాడారు. సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమానికి గిరిజన మేధావులు, సర్పంచ్‌లు, విద్యార్థులు, గిరిజనులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివాజీనాయక్, రమావత్ రవినాయక్, బాలాజీనాయక్, శంకర్, బాలవద్దిరాజు, కిషన్‌నాయక్, నరేష్, మాత్రి తదితరులు పాల్గొన్నారు.

మెస్ బిల్లులు చెల్లించాలి



తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

దేవరకొండ : సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల మెస్ బిల్లులతో పాటు ఉపకార వేతనాలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుబాన్, ఖాదర్, గణేశ్, ఉదయ్, రాజు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

మిర్యాలగూడ అర్బన్ : రాజస్థాన్, హరియాణ రాష్ట్ర సరిహద్దుల్లో మూడు రోజుల క్రితం ఇద్దరు ముస్లిం యువకులను చంపిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఏఐఎంఐఎం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీఓ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మతోన్మాద శక్తులు పైశాచికంగా ఇద్దరు యువకులను చంపడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫరూక్, శ్రీరాముల సైదులు, పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్‌పై ప్రత్యేక శిక్షణ

అడవిదేవులపల్లి : జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఓడీఎఫ్‌పై సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లుకు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణలో శిక్షణ కోఆర్డినేటర్ జి. శంకర్‌బాబు మాట్లాడారు. ఈ శిక్షణ ఈ నెల 23 వరకు ఉంటుందని, స్వచ్ఛ్ భారత్ మిషన్‌లో భాగంగా సుస్థిర, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నివారణ గురించి వివరించారు. వాడిన నీటి నిర్వహణ, పారిశుద్ధ్య ప్రణాళిక తయారు గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, సర్పంచ్‌లు కొత్త మర్రెడ్డి, పకీరానాయక్, బాలు, ప్రియాంకలతో పాటు అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సెమినార్



సెమినార్‌లో మాట్లాడుతున్న రాధాకృష్ణ

మిర్యాలగూడ : స్థానిక మినా మహిళ ఇంజినీరింగ్ కళాశాలలోని విద్యార్థులకు మంగళవారం 'రీసెర్చ్ యాక్టివిటీస్ ఫర్ ఇంజనీరింగ్ స్టూడెంట్ అండ్ ఫ్యాకల్టీ' అనే అంశంపై సెమినార్‌ను మంగళవాం నిర్వహించారు. ఈ సందర్భంగా యూజీసీ మెంబర్, ప్రొఫెసర్ డాక్టర్ రాధాకృష్ణ పాల్గొని మాట్లాడారు. పరిశోధన రంగంలో విద్యార్థినులు దృష్టి సారించి, వనరులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనేక సంస్థలు వనరులు కల్పించడానికి ముందుకు వస్తున్నాయని వాటి ద్వారా మన విజ్ఞానాన్ని ఉపయోగించి ప్రగతిపథంలో సమాజాన్ని, భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎండీ మహమ్మద్అలీ, కళాశాల డైరెక్టర్ తదిరులు పాల్గొన్నారు.

అధ్వానంగా గ్రామీణ రహదారులు

- ధ్వంసమైన పలు గ్రామాల రోడ్లు
- గుంతల్లో పడి గాయాలపాలవుతున్న వాహనదారులు
- మరమ్మతులు చేపట్టాలని వేడుకోలు



కాశివారిగూడెం గ్రామ శివారులో బీటీ లేచిపోయి గుంతలమయంగా మారిన రోడ్డు



రామడుగు రోడ్డు..

హాలియా : అనుముల మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు ప్రమాదకరంగా మారాయి. ఇటీవల కురిసిన వర్షాలకు చాలా ప్రాంతాల్లో రహదారులు ధ్వంసమయ్యాయి. ఏళ్లుగా పాడయిన రోడ్లపై నుంచి ప్రయాణాలు చేస్తూ ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. అయినా రోడ్లను బాగు చేయాలనే ఆలోచన అటు పాలకులకు, ఇటు అధికారులకు రావడం లేదు. ప్రధానంగా మండలంలోని చింతగూడెం నుంచి మారేపల్లి, హజారిగూడెం నుంచి కొట్టాల, కాశీవారిగూడెం నుంచి యాచారం వరకు ఉన్న ప్రధాన రహదారులపై ప్రయాణం చేయాలంటేనే ప్రజలు భయంతో వనికి పోతున్నారు. ఆయా గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్ల నిర్మాణ పనులను జరిగి చాలా ఏళ్లు కావడంతో ప్రస్తుతం ఈ రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీనికి తోడు గతంలో కురిసిన వర్షాలకు రోడ్లు పూర్తిగా దెబ్బ తిన్నాయి. గుంతల రోడ్లకు మరమ్మత్తు ఎప్పుడు మోక్షం లభిస్తోందని వాహనదారులు, ప్రయాణికులు ఆశగా ఎదురుచూస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు ఉన్న ప్రధాన రహదారులపై ప్రతి రోజు రైతులు, ప్రజలు ద్విచక్ర, ఇతర వాహనాలపై వెళ్తుంటారు. ఆయా రోడ్ల మధ్యలో పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో ప్రయాణించాలంటేనే వాహనదారులు బెంబే లెత్తుతున్నారు. రోడ్ల మధ్యలో క్కడక్కడ బీటీ తొలగిపోయి అడుగులోతు గుంతలు ఉండడంతో వాటిని తప్పించబోయి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధ్వంసమైన రోడ్లకు కనీసం మరమ్మతు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



చల్మారెడ్డిగూడెం నుంచి కొట్టాలకు వరకు ఉన్న రోడ్డు గుంతల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే మరమ్మతులు చేపట్టాలి. రోడ్డు మధ్యలో పెద్ద గుంతలు ఉండడం కారణంగా వాహనాలు రిపేరుకు గురవుతున్నాయి, ప్రమాదాల నివారణకు అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలి.

– చేగొండి కృష్ణయాదవ్, చల్మారెడ్డిగూడెం

భయం భయంగా ప్రయాణం



రామడుగు నుంచి మారేపల్లి వరకు ఉన్న రోడ్డు ప్రస్తుతం పూర్తిగా దెబ్బతింది. ఈ రహదారిపై ప్రయాణించాలంటే వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లే పరిస్థితి నెలకొంది. ఆర్అండ్‌బీ అధికారులు చొరవ తీసుకొని రహదారి మధ్యలో ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.

–చెన్నబోయిన సైదయ్య, రామగుడు

బాలికల హక్కులను పరిరక్షించాలి



మాట్లాడుతున్న సీడీపీఓ పద్మావతి

హాలియా : బాలికల హక్కులను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ పాజెక్టు సీడీపీఓ గంధం పద్మావతి అన్నారు. అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలోని నాయుడుపాలెం అంగన్‌వాడీ సెంటర్ నిర్వహించిన స్వరక్షడే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాలు చేయరాదని, ఆడపిల్లల అక్రమ రవాణ, భ్రూణహత్యలు చేపట్ట వద్దన్నారు. ఇంటి వద్ద ఖాళీగా ఉన్న కిశోర బాలికలకు ఉచిత టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని కిశోర బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సరిత, అంగన్‌వాడీ టీచర్, ఆయా, తల్లులు, పిల్లలు తదితరులు ఉన్నారు.

బడి బయట పిల్లల గుర్తింపు

అలీనగర్ పరిధిలోని మూడు ఇటుక బట్టీల్లో పని చేస్తున్న బడిబయట పిల్లలు, గర్భిణులు , బాలింతలను మంగళవారం ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమాదేవీ గుర్తించి వారిని స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించి పేర్లను నమోదు చేయించారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందించే పౌష్టికాహారం, ప్రీస్కూల్ విద్య న్యూట్రిషన్ అండ్ హెల్త్‌డే గురించి వారికి అవగాహన కల్పించారు. పిల్లలను ఇంటి వద్ద, ఇటుక బట్టీలో పనులకు పంపవద్దని, స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి పంపిస్తే చిన్నారుల ప్రయాణ రాకపోకలకు ఆటో సమకూర్చుతానని తల్లిదండ్రులకు చెప్పారు.

గ్రామాల సమాగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ అనురాధ

పెద్దవూర : గ్రామాల సమాగ్రాభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దగూడెంలో రూ.20లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కూన్‌రెడ్డి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ నాగిరెడ్డి, నాయకులు బెడుదూరి వెంకట్‌రెడ్డి, కోటిరెడ్డి, పవన్, పోశం అచ్చిరెడ్డి, శ్రీనివాసచారి, శ్రీనివాస్‌రెడ్డి, శంభిరెడ్డి, పాల్గొన్నారు.

ముగిసిన ఇష్టకామేశ్వరస్వామి ఆలయ జాతర



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ పరమేష్

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం గ్రామంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన శ్రీ ఇష్టకామేశ్వరస్వామి జాతర ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేకువ జామున దేవాలయం ఎదుట అగ్నిగుండాలను ఏర్పాటు చేశారు. శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా తయారు చేసిన పల్లకిలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తులు శివ..శివ అంటూ అగ్నిగుండాల నుంచి నడిచారు. అనంతరం ఆలయ పూజారులు శివలింగానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చెన్ను వెంకట్‌రెడ్డి, నిర్వాహకులు నక్కల నాగిరెడ్డి, కూన్‌రెడ్డి రామాంజిరెడ్డి, శేషిరెడ్డి, కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, గోవిందరెడ్డి, విజయారెడ్డి, సత్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, ఏడుకొండలు, బ్రహ్మీ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల అందజేత

మండలంలోని బట్టుగూడెం గ్రామంలో మహాశివరాత్రిలో భాగంగా శ్రీఇష్టకామేశ్వరస్వామి జాతర సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ, మండలస్థాయి ఎద్దుల పందేలు, ట్రాక్టర్ ట్రక్కు రివర్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు సోమవారం రాత్రి బహుమతులను ఎస్ఐ పచ్చిపాల పరమేష్, నిర్వాహకులు అందజేశారు. అంతకుముందు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుందూరు జయవీర్ రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. విజేతలకు నగదు బహుమతితో పాటు షీల్డులను పంపిణీ చేశారు. బహుమతి దాతలను, అంపైర్లను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నక్కల రామాంజిరెడ్డి, కూతాటి దేశ్‌కుమార్, కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, గాలి సైదిరెడ్డి, గోవిందరెడ్డి, పోలా సైదులు, రామాంజి, మంద శ్రవణ్‌కుమార్, ప్రశాంత్, కాంతయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరభద్ర స్వామి రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

దేవరకొండ : దేవరకొండ మండల పరిధిలోని ముదిగొండ కమలాపూర్ గ్రామంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం స్వామి రథోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. రథోత్సవానికి దేవరకొండ చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి భక్తులు ఎద్ద ఎత్తున హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్‌లు వేర్వేరుగా హాజరై దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేశ్‌గౌడ్, వైఎస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, రైతు బంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, మండల పార్టీ అధ్యక్షుడు టీవీఎస్ రెడ్డి, సర్పంచ్ రేపాని ఇద్దయ్య, ఆయా పార్టీల నాయకులు నేనావత్ కిషన్‌నాయక్,బీల్యానాయక్,ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్,సిరాజ్‌ఖాన్ ,జైహింద్‌రెడ్డి,కాశిరెడ్డి రవీందర్‌రెడ్డి,ఎంపిటిసి జీవన్ రెడ్డి,జాల నర్సింహ్మారెడ్డి, లక్ష్మయ్య, కృష్ణ,దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

మానవాళి మనుగడకు మాతృభాష దోహదం



విద్యార్థులతో మాట్లాడుతున్న స్వర్ణ కిలారి

హాలియా : మానవాళి మనుగడకు మాతృభాష ఎంతో దోహదపడుతుందని, మాతృభాషను ముందు తరాలకు అందించాలిచల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసా వెంకన్న అన్నారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని చల్మారెడ్డిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు తీగల మల్లికార్జున ప్రముఖ వర్ధమాన కవయిత్రి, ఉపాధ్యాయురాలు సరితను పూలమాల, శాలు వాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మృతయ్య, నిర్మల, సైదులురావు గౌతమ్, రామకృష్ణ, సునీత, శ్యామలాదేవీ ఉన్నారు.

మాతృభాషను ముందు తరాలకు అందించాలి

మాతృభాష మాధుర్యాన్ని ముందు తరాలకు అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర విద్య శిక్షణ సంస్థ అకాడమిక్ మానిటరింగ్ పరిశీలకులు, ప్రముఖ సాహితీవేత్త మాదగోని శంకరయ్య అన్నారు. మంగళవారం అనుముల మండలంలోని చింతగూడెం ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన మాతృభాష దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబిరెడ్డి వేమారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు సాగర్ల సత్తయ్య, పాఠశాల ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్, ఎండీ పాషా, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, మధు, సుజాత తదితరులు ఉన్నారు.

కేఎస్ఎంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రపంచ కథలలో పాత్రలకు రూపమిచ్చిన చిత్రకారుడు థామస్ ఎడ్మండ్ క్లింట్ జీవితంపై అమ్ము నాయర్ రాసిన పుస్తకం తెలుగులో 'లిప్తకాలపు స్వప్నం' పేరిట అనువాదం చేసిన అనువాదకురాలు స్వర్ణ కిలారి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి పాల్గొని విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. మాతృ భాష పరిరక్షణ ప్రథమ కర్తవ్యమని ఈ సంవత్సరం బహుభాషా విద్య ఆవశ్యకత లక్ష్యంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భిక్షమయ్య గౌడ్, పాండురంగారావు, రవి, అరవింద్, ప్రభాకర్, నర్సింగ్ కోటయ్య, నరేందర్, రామ్‌రెడ్డి ఉన్నారు.

హైఓల్టేజీ విద్యుత్ సమస్య పరిష్కరించాలి

మిర్యాలగూడ : మాడ్గులపల్లిలో హైఓల్టేజీ విద్యుత్ సరఫరా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట మంగళవారం గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. 33కేవీ తీగల నుంచి సక్రమంగా విద్యుత్ సరఫరా కాకపోవడంతో విద్యుత్‌లో అంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ లైన్స్‌పై పక్షులు వాలుతుండడంతో ఇళ్లలలోని ఎలక్ట్రికట్ పరికరాలు కాలిపోతున్నాయని ఆవేదనద వ్యక్తం చేశారు. పలుమార్లు సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని గ్రామానికి చెందిన బాలయ్య విద్యుత్ స్థంబం ఎక్కి నిరసన వ్యక్తం చేయడానికి ప్రయాత్నంచిగా విద్యుత్ అధికారులు, పోలీసులు అడ్డుకోని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీ సత్యనారాయణ, ఏఈ శ్రీకాంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం



దేవరకొండ : కల్యాణలక్ష్మి చెక్కులు పంపణీ చేస్తున్న ఎమ్మెల్యే



చందంపేట : సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ : సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లేపల్లి మండలానికి చెందిన 27మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. మహిళా సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ పెద్ద పీట వేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కుంభం శ్రీనివాస్‌గౌడ్, కేసాని లింగారెడ్డి, పస్నూరి యుగేందర్‌రెడ్డి, రమావత్ దస్రునాయక్, భద్రు, రాములు, శ్రీను, కృష్ణ, శివ పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

చందంపేట : గిరిజనుల సంస్కృతీ, సంప్రదాయాలతో పాటు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం చందంపేట మండలంలోని పోలేపల్లి స్టేజీ గేటు వద్ద నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనులకే మాత్రమే కాకుండా అందరి ఆరాధ్య దైవమన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని గుర్తు చేశారు. తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, అత్యధికంగా గిరిజన గురుకులాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతకుముందు సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమావత్ పవిత్ర, ముత్యాల సర్వయ్య, కేతావత్ లక్ష్మణ్‌నాయక్, డాక్టర్ రవినాయక్, రమేశ్‌నాయక్, రమావత్ మోహన్‌కృష్ణ, కేతావత్ శంకర్‌నాయక్, పార్వతిమకట్‌లాల్, మల్లేశ్, పాండునాయక్, నాగేశ్వర్‌రావునాయక్, బిక్కునాయక్, కిషన్‌నాయక్, బెల్లయ్యనాయక్, పాపానాయక్, రమేశ్, నాగిళ్ల మహేశ్, రవి, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

రామయ్య మృతి పార్టీకి తీరని లోటు

మండలంలోని తెల్దేవర్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భర్త బెల్లి రామయ్య మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం తెల్దేవర్‌పల్లి గ్రామలో రామయ్య మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, కేతావత్ లక్ష్మణ్‌నాయక్, బొద్దికూర మహాలక్ష్మయ్య, శవ్వ నారాయణ, సర్పంచులు దేవా, పాపానాయక్, మల్లేశ్, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

అవిశ్వాసానికి అనుమతివ్వాలని వినతి

మిర్యాలగూడ : వేములపల్లి మండల కేంద్రంలోని పీఏసీఎస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులపై అవిశ్వాస తీర్మానానికి అనుమతించాలని కోరుతూ డీసీఓకు సొసైటీ సభ్యులు వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా వారు మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ పీఏసీఎస్ అధ్యక్షుడు ఎరువులను ఆన్ ఆథరైజ్డ్ ఫామ్ ఇచ్చి ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా ఎరువులను కొనుగోలు చేస్తున్నారన్నారు. మినిట్ బుక్స్‌లో అవకతవకలకు పాల్పడుతూ సరైన రికార్డులను నమోదు చేయడం లేదని వారు ఆరోపించారు. అవకతవకలకు పాల్పడుతున్న అధ్యక్ష, ఉపాధ్యక్షులపై అవిశ్వాసాన్ని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు జడ రాములుయాదవ్, మాధవరెడ్డి, పుట్టల లక్‌ప్రకాశ్, నారాయణ శ్రీలత, చిర్ర సాంబయ్య, ప్రభాకర్‌రెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సెస్ వసూళ్లపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న రెగట్టే మల్లికార్జున్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : నల్లగొండ జిల్లాలోని గ్రంథాలయాల సెస్ వసూళ్లపై ప్రత్యేక దృష్టిని సారించామని, జిల్లా వ్యాప్తంగా గ్రామీణ, మున్సిపాలిటీల ద్వారా రూ.6కోట్ల వరకు రావాల్సి ఉందని జిల్లా గ్రంథాయల శాఖ చైర్మన్ రెగట్టే మలికార్జున్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయాన్ని సందర్శించారు. అనంతరం గ్రంథాలయంలో వసతులు, పుస్తకాలు గురించి పాఠకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 30వరకు గ్రామీణ, మున్సిపాలిటీలో గ్రంథాలయాలు ఉన్నాయన్నారు. ఎక్కువశాతం మున్సిపాలిటీల్లో నే సెస్ అధికంగా ఉన్నందున ఈ విషయంపై ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మండల కేంద్రాల్లోని గ్రంథాలయాల్లో టాయిలెట్స్‌ల సౌకర్యం కోసం జిల్లా పరిషత్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లడంతో జెడ్పీ నిధులను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గ్రేడ్–1 పోస్టు నల్లగొండ, గ్రేడ్–2లో నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ ఖాళీలతో పాటు మిగిలిన పోస్టులు 'గ్రేడ్–3లో ఉన్నాయన్నారు. గ్రంథాలయాలను పాఠకులు ఆకర్షించే విధంగా తయారు చేస్తున్నామన్నారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి బాలమ్మ, మిర్యాలగూడ గ్రంథాలయ ఇంచార్జీ శ్రవణ్‌కుమార్, కుమ్మరికుంట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

లంబాడీల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్



మిర్యాలగూడ : భోగ్‌బందార్ కార్యక్రమానికి ర్యాలీగా వెళ్తున్న బీఎల్ఆర్, గిరిజనులు

చందంపేట : లంబాడీల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్‌మహారాజ్ అని లంబాడీ హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు బెల్లయ్యనాయక్ అన్నారు. చందంపేట మండలంలోని పోలేపల్లి గేట్ వద్ద నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా 64 దేశాల్లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు జరుగుతాయని, ప్రపంచ వ్యాప్తంగా సుమారు 35 కోట్ల మంది గిరిజనులు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవినాయక్, కేతావత్ బిల్యానాయక్, కిషన్‌నాయక్, జగన్‌లాల్, కేతావత్ లాలునాయక్, బిక్కు, పాపానాయక్, లక్ష్మణ్‌నాయక్, పాత్లావత్ ఆంజనేయులు, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ఆర్ అన్నారు. మంగళవారం సంత్ సేవాలాల్ 284వ జయంతి, భోగ్‌బండార్ కార్యక్రమంలో భాగంగా స్థానిక బీఎల్ఆర్ కార్యాలయం నుంచి రవీంద్రభారతి వరకు సేవాలాల్ పాలరాతి విగ్రహంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు నాగునాయక్, రవినాయక్, సిద్ధునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అభినందనలు

మిర్యాలగూడ టౌన్ : స్థానిక ఆర్టీసీ డిపోలో జనవరిలో నెలలో అధిక ఆదాయం తీసుకొచ్చిన డ్రైవర్, కండక్టర్లను డిప్యూటీ ఆర్ఎం శివశంకర్ మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు. ముందుగా డిపోను సందర్శించారు. అనంతరం నిర్వహించిన సమావేశం మాట్లాడారు. పట్టుదలతో పనిచేస్తే మంచి గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం అధిక ఆదాయం తీసుకొచ్చిన డ్రైవర్ షఫీయొద్దిన్, కండక్టర్లు ఎంఆర్ చంద్రయ్య, ఎం. వెంకన్నలను అభినందించడంతో పాటు పారితోషికం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, పాల్ , సంధ్యారాణి ఎంఎఫ్ పి.యాదగిరి పాల్గొన్నారు.

ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యత్వ నమోదు



సభ్యత్వం స్వీకరిస్తున్న ఉద్యోగులు

మిర్యాలగూడ టౌన్ : ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని స్థానిక ఎఫ్‌సీఐలో ఆ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రారంభించారు. ముందుగా ఎఫ్‌సీఐ డిపో మేనేజర్ డి.రమేశ్‌కు శ్రీనివాస్ సభ్యత్వాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బాబురావు, శ్రీరాములు, రత్నం, జనార్దన్, సైదులు, సత్యప్రసాద్, క్కయ్య ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



చలకుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

పెద్దవూర : మండలంలోని చలకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, ఉన్నతాధికారులుగా వ్యవహరించారు. జిల్లా కలెక్టర్‌గా జి.భరత్, డీఈఓగా బి.నగేష్, జేసీగా శివ, డిప్యూటీ డీఈఓగా వి.శిరీష, హెచ్ఎంగా కిరణ్‌లు వ్యవహరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జార్జ్, ఉపాధ్యాయులు సైదానాయక్, రేణుక, జెస్సీకా, ఉమా మహేశ్వరి, శ్యాంబాబు, నారాయణరెడి పాల్గొన్నారు.